షియోమీ బడ్జెట్ 5జీ ఫోన్

ప్రారంభ ధర రూ.9,999

హైదరాబాద్, జనవరి 8: చైనాకు చెందిన ప్రముఖ స్మార్ట్‌ఫోన్ల తయారీ సంస్థ షియోమీ.. దేశీయ మార్కెట్లోకి చౌక ధరకలిగిన 5జీ స్మార్ట్‌ఫోన్‌ను అందుబాటులోకి తీసుకొచ్చింది. రెడ్మీ నోట్ 14 సిరీస్‌లో భాగంగా విడుదల చేసిన ఈ స్మార్ట్‌ఫోన్ రూ.9,999 ప్రారంభ ధరకాగా, గరిష్ఠంగా రూ.11,999కి లభించనున్నది. 6.88 ఇంచుల హెచ్‌డీ-డాట్ డ్రాప్ డిస్‌ప్లేతో తయారైన ఈ స్మార్ట్‌ఫోన్ స్నాప్‌డ్రాగన్ 4 జెన్ 2 5జీ ప్రాసెసర్, 12 జీబీ ర్యామ్, 50 మెగాపిక్సెల్ ఏఐ డ్యూయల్ కెమెరా సిస్టమ్, 5160 మెగా వాట్ల బ్యాటరీ, 128 జీబీ మెమోరీని 1 టీబీకి పెంచుకునే విధంగా తయారు చేసింది.

ఇంటర్నేషనల్ టికెట్లపై విడుతలవారిగా చెల్లింపులు

మేక్‌మైట్రిప్ ప్రత్యేక ఆఫర్

న్యూఢిల్లీ, జనవరి 8: రవాణా సదుపాయాలు సమకూరుస్తున్న మేక్‌మైట్రిప్..కస్టమర్లను ఆకట్టుకోవడానికి వినూత్న ఆఫర్‌ను తెరపైకి తీసుకొచ్చింది. అంతర్జాతీయ ప్రయాణికులను ఆకట్టుకోవడంలో భాగంగా తమ ముందస్తు విమాన టికెట్ బుకింగ్ చేసుకున్నవారు ఒకేసారి చెల్లింపులు జరుపాల్సిన అవసరం లేదని, విడతలవారీగా చెల్లిస్తే సరిపోతున్నదని వెల్లడించింది. ముందస్తు బుకింగ్ చేసుకున్న సమయంలో విమాన టికెట్ చార్జిలో 10 శాతం నుంచి 40 శాతం మధ్యలో చెల్లిస్తే సరిపోతున్నదని, మిగతాది ప్రయాణానికంటే ముందు లేదా బుకింగ్ చేసుకున్న నాటినుంచి 45 రోజులు ఏది ముందు వస్తే ఆ రోజు చెల్లించాల్సి ఉంటుందని వెల్లడించింది. ఈ ఆఫర్‌ను ఎంచుకున్నవారు ఎలాంటి అదనపు చెల్లింపులు జరుపాల్సిన అవసరం లేదని పేర్కొంది. విమానయాన రంగంలో ఇలాంటి ఫీచర్ ప్రవేశపెట్టడం ఇదే తొలిసారని, ప్రయాణికులు తమ అంతర్జాతీయ రూట్లకోసం ఒకేసారి చెల్లింపులు జరుపాల్సి వస్తుండటంతో ఆర్థికంగా ఇబ్బందులు తలెత్తుతున్నాయని, వీరికి ఆర్థిక ప్రయోజనాలు కల్పించాలనే ఉద్దేశంతో ఈ స్కీంను ప్రవేశపెట్టినట్లు మేక్‌మైట్రిప్ చీఫ్ ఆపరేటింగ్ అధికారి సౌజన్య శ్రీవాత్సవ తెలిపారు. ముఖ్యంగా అతిపెద్ద కుటుంబాలు లేదా గ్రూపులు తమ అంతర్జాతీయ బుకింగ్‌లపై ఒకేసారి మొత్తం చెల్లించలేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఈ కొత్త స్కీంతో వీరికి ప్రయోజనాలు కలుగనున్నాయన్నారు. ఎక్కువ మంది భారతీయులను అంతర్జాతీయ విమానాల బుకింగ్ చేసుకునేందుకు వీలుగా ఈ ఫీచర్‌ను అందుబాటులోకి తీసుకొచ్చినట్లు చెప్పారు. ఈ స్కీంనకు ప్రయాణికుల నుంచి విశేష స్పందన లభించిందని, ఒంటరిగా, జంటలు, కుటుంబాలు అంతర్జాతీయ రూట్లలో ప్రయాణించేవారి సంఖ్య గణనీయంగా పెరుగుతున్నదన్నారు.

సింగరేణికి 'స్పెషల్ క్యాంపెన్ 4.0' పురస్కారం

హైదరాబాద్, జనవరి 8 (నమస్తే తెలంగాణ) : పరిసరాల పరిశుభ్రతకు ప్రత్యేక ప్రాధాన్యమిస్తూ అత్యధికంగా పరిసరాలను శుభ్రం చేసినందుకు సింగరేణి కాలరీస్ సంస్థకు జాతీయ స్థాయిలో గుర్తింపు లభించింది. కేంద్రప్రభుత్వం నిర్వహించిన 'స్పెషల్ క్యాంపెన్ 4.0' పురస్కారం వరించింది. ఢిల్లీలో నిర్వహించిన కార్యక్రమంలో సింగరేణి సీఎండీ ఎన్ బలరామ్‌కు కేంద్ర బొగ్గు శాఖ మంత్రి జీ కిషన్‌రెడ్డి ఈ అవార్డును అందజేశారు. 2024 అక్టోబర్ 2 నుంచి అక్టోబర్ 31 వరకు స్పెషల్ క్యాంపెన్ 4.0లో భాగంగా సింగరేణి వ్యాప్తంగా 11 ఏరియాల్లో 216 ప్రదేశాల్లో పరిశుభ్రత కార్యక్రమాలను చేపట్టారు.

మార్కెట్లను ముంచిన జీడీపీ

తీవ్ర ఊగిసలాటల మధ్య నష్టపోయిన సూచీలు

ముంబై, జనవరి 8: దేశీయ స్టాక్ మార్కెట్ల నష్టాల పరంపర కొనసాగుతున్నది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో దేశ జీడీపీ నాలుగేండ్ల కనిష్ఠ స్థాయికి పడిపోనున్నదని కేంద్ర ప్రభుత్వం అంచనాలను విడుదల చేయడం మదుపరుల్లో ఆందోళన నెలకొన్నది. తీవ్ర ఊగిసలాటల మధ్య కొనసాగిన సూచీలు చివరకు నష్టాల్లో ముగిశాయి. కార్పొరేట్ల మూడో త్రైమాసికపు ఆర్థిక ఫలితాలు కూడా ప్రారంభంకానుండటం కూడా మదుపరుల్లో ఆందోళన నెలకొన్నది. వీటికి తోడు విదేశీ సంస్థాగత పెట్టుబడిదారులు నిధుల ఉపసంహరణ కొనసాగుతుండటం, రూపాయి మరింత బలహీనపడటం సూచీలపై ప్రతికూల ప్రభావం చూపాయి. ఇంట్రాడేలో 700 పాయింట్లకు పైగా నష్టపోయిన 30 షేర్ల ఇండెక్స్ సూచీ సెన్సెక్స్ చివరకు 50.62 పాయింట్లు కోల్పోయి 78,148.49 వద్ద ముగిసింది. మరోసూచీ నిఫ్టీ 18.95 పాయింట్లు కోల్పోయి 23,688.95 వద్ద నిలిచింది. దేశ ఆర్థిక వ్యవస్థ నెమ్మదించనుండటం, క్యూ3లో కార్పొరేట్లు నిరాశాజనక ఆర్థిక ఫలితాలు ప్రకటించే అవకాశాలుండటం మార్కెట్లో తీవ్ర ఆటుపోటులకు లోనయ్యాయని, చివర్లో బ్లూచిప్ సంస్థల నుంచి లభించిన మద్దతుతో భారీ నష్టాల నుంచి కోలుకున్నాయని దలాల్‌స్ట్రీట్ వర్గాలు వెల్లడించాయి. అమెరికా బాండ్ ఈల్డ్‌లు పెరుగుతుండటం, ఫెడరల్ రిజర్వు వడ్డీరేట్లు తగ్గించే అవకాశాలు సన్నగిల్లడం కూడా మార్కెట్లపై ప్రతికూల ప్రభావం చూపాయి. 30 షేర్ల ఇండెక్స్‌లో అదానీ పోర్ట్స్, అల్ట్రాటెక్ సిమెంట్, ఎల్‌అండ్‌టీ, సన్‌ఫార్మా, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, ఐసీఐసీఐ బ్యాంక్, ఎన్‌టీపీసీ, ఎస్బీఐ షేర్లు అత్యధికంగా నష్టపోయాయి. కానీ, టీసీఎస్, రిలయన్స్, ఐటీసీ, హెచ్‌సీఎల్ టెక్, మారుతి లాభాల్లో ముగిశాయి. బీఎస్ఈ స్మాల్‌క్యాప్ 1.12 శాతం, మిడ్‌క్యాప్ ఇండెక్స్ 1.08 శాతం చొప్పున నష్టపోయాయి. రంగాలవారీగా చూస్తే కన్జ్యూమర్ డ్యూరబుల్ 1.86 శాతం నష్టపోగా, క్యాపిటల్ గూడ్స్ 1.34 శాతం, సర్వీసెస్ 1.26 శాతం, పవర్ 1.17 శాతం, యుటిలిటీ రంగ షేర్లు కుదేలవగా..ఎనర్జీ, ఐటీ, ఆయిల్‌అండ్ గ్యాస్, రియల్టీ, టెక్, ఐటీ రంగ సూచీలు లాభాల్లో ముగిశాయి.

స్టాండర్డ్ గ్లాస్ ఐపీవో 182 రెట్ల బిడ్డింగ్‌లు

స్టాండర్డ్ గ్లాస్ లైనింగ్ టెక్నాలజీ లిమిటెడ్ ఐపీవోకి అపూర్వ స్పందన లభించింది. సంస్థ జారీ చేసిన షేర్ల కంటే 182.57 రెట్ల అధిక బిడ్డింగ్‌లు దాఖలయ్యాయి. రూ.410 కోట్ల నిధుల సేకరణకు సంబంధించి సంస్థ జారీ చేసిన 2,08,29,567 షేర్లకుగాను 3,80,27,59,991 షేర్ల బిడ్డింగ్‌లు దాఖలయ్యాయి. క్వాలిఫైడ్ ఇన్‌స్టిట్యూషనల్ విభాగం నుంచి అత్యధికంగా 327 రెట్ల సబ్‌స్క్రిప్షన్ కాగా, నాన్ ఇన్‌స్టిట్యూషనల్ 275 రెట్లు, రిటైల్ విభాగం 64 రెట్లు అధికంగా బిడ్లు వచ్చాయి. సోమవారం ప్రారంభమైన ఈ వాటా విక్రయం బుధవారం ముగిసింది. ఇష్యూ సైజ్ రూ.133-140 మధ్యలో నిర్ణయించింది.

రూపాయి కకావికలం

రూపాయి కకావికలమైంది. వరుసగా రెండో రోజు బుధవారం ఒకేరోజు 17 పైసలు పడిపోయి చారిత్రక కనిష్ఠ స్థాయి 85.91కి పడిపోయింది. అమెరికా కరెన్సీ డాలర్ మరింత బలోపేతం కావడం, క్రూడాయిల్ ధరలు భగ్గుమండటం వల్లనే రూపాయి భారీగా పతనమైంది.

హైదరాబాద్‌లో బ్రిగ్రేడ్ కమర్షియల్ ప్రాజెక్టు

హైదరాబాద్, జనవరి 8:రియల్టీ సంస్థ బ్రిగ్రేడ్ ఎంటర్‌ప్రైజెస్ లిమిటెడ్ హైదరాబాద్‌లో హౌజింగ్, కమర్షియల్ ప్రాజెక్టును నిర్మించబోతున్నది. రూ.4,500 కోట్ల పెట్టుబడితో పది ఎకరాల స్థలంలో నిర్మించతలపెట్టిన ఈ ప్రాజెక్టు వచ్చే నాలుగేండ్లలో పూర్తికానున్నట్లు కంపెనీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అమర్ మైసోర్ తెలిపారు. 45 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో చేపడుతున్న ఈ ప్రాజెక్టులో 25 లక్షల చదరపు అడుగుల్లో లగ్జరీ హోమ్స్‌ను, 20 లక్షల చదరపు అడుగుల్లో కమర్షియల్ టవర్, 6 లక్షల చదరపు అడుగుల్లో మాల్, 10 లక్షల చదరపు అడుగుల్లో ఆఫీస్ స్థలాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు.

పసిడి దిగుమతుల్లో కోత

న్యూఢిల్లీ, జనవరి 8: పసిడి దిగుమతుల డాటాను కేంద్ర ప్రభుత్వం సవరించింది. నవంబర్ నెలలో 5 బిలియన్ డాలర్ల బంగారం మాత్రమే దిగుమతైందని వెల్లడించింది. గతంలో 9.84 బిలియన్ డాలర్లు అయినట్లు తెలిపింది. ఇన్‌బౌండ్ షిప్‌మెంట్‌లో డబుల్ అకౌంటింగ్‌ను సరిచేయడం వల్లనే దిగుమతులు తగ్గాయని కేంద్ర వాణిజ్యమంత్రిత్వ శాఖ తాజాగా వెల్లడించింది. అలాగే ఏప్రిల్ నుంచి నవంబర్ వరకు ఎనిమిది నెలల్లో దిగుమతులు కూడా 11.7 బిలియన్ డాలర్లకు పరిమితమైనట్లు తెలిపింది.

బిగ్'సి'లో సంక్రాంతి ఆఫర్లు

హైదరాబాద్, జనవరి 6: ప్రముఖ మొబైల్ రిటైల్ దిగ్గజం బిగ్'సి'.. సంక్రాంతి పండుగను దృష్టిలో పెట్టుకొని ఆకర్షణీయమైన ఆఫర్లను అందుబాటులోకి తీసుకొచ్చింది. ఈ సందర్భంగా కంపెనీ ఫౌండర్, సీఎండీ బాలు చౌదరి మాట్లాడుతూ.. ఈ సంక్రాంతి సందర్భంగా ప్రతి మొబైల్ కొనుగోలుపై రూ.10 వేల వరకు మొబైల్ ప్రొటెక్షన్‌తోపాటు రూ.5,999 విలువైన స్మార్ట్‌వాచ్, రూ.1,799 విలువైన ఎయిర్‌బడ్స్‌ను ఉచితంగా అందిస్తున్నట్లు చెప్పారు. అలాగే ఇటీవల మార్కెట్లోకి వచ్చిన ఒప్పో రెనో 13 మొబైల్ కొనుగోళ్లపై రూ.7,990 విలువ కలిగిన స్విస్ మిలిటరీ స్పీకర్‌తోపాటు ఏడాదిపాటు మొబైల్ ప్రొటెక్షన్, రూ.5 వేల వరకు ఇన్‌స్టంట్ క్యాష్‌బ్యాక్‌ను కూడా అందిస్తున్నట్లు చెప్పారు.

- స్మార్ట్‌ఫోన్ కొనుగోలుపై రూ.15 వేల వరకు తక్షణ క్యాష్ బ్యాక్
- బ్రాండెడ్ యాక్సెసరీస్‌పై 51 శాతం డిస్కౌంట్
- వడ్డీ, డౌన్‌పేమెంట్ లేకుండానే మొబైల్ కొనుగోలు అవకాశం
- ఐఫోన్ మొబైల్‌పై రూ.5 వేల వరకు ఇన్‌స్టంట్ డిస్కౌంట్
- వివో-ఒప్పో మొబైళ్ల కొనుగోలుపై 10 శాతం వరకు క్యాష్‌బ్యాక్
- వన్‌ప్లస్, రియల్‌మీ మొబైళ్లపై రూ.3 వేల వరకు ఇన్‌స్టంట్ డిస్కౌంట్
- ఎంఐ మొబైళ్లపై రూ.5 వేల వరకు ఇన్‌స్టంట్ డిస్కౌంట్
- ఏటీఎం కార్డుపై ఎలాంటి వడ్డీ, డౌన్ పేమెంట్ లేకుండా మొబైళ్లు, స్మార్ట్ టీవీ, ల్యాప్‌టాప్, ఏసీలను కొనుగోలు చేయవచ్చును.

దక్షిణ మధ్య రైల్వే
Follow us on @SCRailwayindia
దమ. రైల్వే యొక్క టెండరు ప్రకటనల వివరాలను మా వెబ్‌సైట్ www.scr.indianrailways.gov.in పై చూడవచ్చును.

టెండరు నోటీస్ నం. 01-GS-SC-25-OT, తేది: 07.01.2025 PUB/0023

దిగువ పనుల కొరకు భారత రాష్ట్రపతి తరపున చీఫ్ ప్రాజెక్ట్ మేనేజర్/గతిశక్తి యూనిట్/ II/SC సికింద్రాబాద్, వారు 30.01.2025న 15.00 గం.వరకు ఇ-ప్రొక్యూర్‌మెంట్ ద్వారా ఓపెన్ టెండర్లు కోరుతున్నారు.

టెండరు నం. 01-GS-SC-25-OT, **పని పేరు:** అమృత్ స్టేషన్ పథకం క్రింద మెదక్ స్టేషన్ వద్ద లిఫ్ట్ ఏర్పాటు. **సుమారు విలువ:** రూ. 3803976.88, **బయానా:** రూ. 76100.00.

తదుపరి వివరాల కొరకు వెబ్‌సైట్: **www.ireps.gov.in,** దర్శించండి.

చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్/Const/RSP/ సికింద్రాబాద్

టెండరు నోటీస్ నం. 01-DRM-W-HYB -25, తేది: 08.01.2025 PUB/0024

దిగువ తెలిపిన పనుల కొరకు భారత రాష్ట్రపతి తరపున డివిజనల్ రైల్వే మేనేజర్/పనులు, హైదరాబాద్ డివిజన్, దక్షిణ మధ్య రైల్వే, సికింద్రాబాద్ వారు 30.01.2025న 15.00 గం.వరకు ఇ-ప్రొక్యూర్‌మెంట్ ద్వారా ఓపెన్ టెండర్లు కోరుతున్నారు.

టెండర్ నం. 01-DRM-W-HYB-25, **పని పేరు:** 1) SSE/PW/WDR అధికార పరిధిలో సెస్ రిపేర్, 2) JKM-BDHN **సెక్షన్:** SSE/P.W/NZB అధికార పరిధిలో JKM-BDHN సెక్షన్ వద్ద సెస్ రిపేర్. **సుమారు విలువ:** రూ. 1,47,57,137, **బయానా:** రూ. 2,23,800

డివిజనల్ రైల్వే మేనేజర్, (పనులు), హైదరాబాద్

ఇ-టెండరు కోరుతూ ప్రకటన (http://ireps.gov.in ద్వారా) PUB/0025

దిగువ పనుల కొరకు భారత రాష్ట్రపతి తరపున సీనియర్ డివిజినల్ ఎలక్ట్రికల్ ఇంజినీర్, ట్రాక్షన్ డిస్ట్రిబ్యూషన్, సికింద్రాబాద్ వారు సింగిల్ ప్యాకెట్ టెండరింగ్ విధానంలో ఇ-టెండరు కోరుతున్నారు.

క్ర.సం.01 **NIT No: C/E.29/TRD/ SC/43/ 2024-25,** టెండరు నం.C/E.29/TRD/SC/43/2024-25, తేది: 07-01-2025. **పని పేరు:** SC **డివిజన్:** దిగువ వాటికి సంబంధించి TRD మోడిఫికేషన్స్: 1. VKB-PRLI సెక్షన్: TRR (P)-40.185 Kms TRD అరేంజిమెంట్స్ ట్రాక్ రెనివల్ పనులకు సంబంధించి. 2(a) WD-SC - CTR(S)--2.20 KMs. (b) WD-SC : CTR(S)-2.20KMS, b) WD-SC: TRR(S)-1.755KMs. (c) WD-SC - TSR(S)--12.05 KMs. TRD అరేంజిమెంట్స్ ట్రాక్ రెనివల్ పనులకు సంబంధించి. 3(a) WD-SC & VKB-PRLI:TBR--49.691 KMs, (b) WD-SC & VKB-PRLI:TBR-4.586 KMs, (c) WD-SC & VKB-PRLI:TBR--59 సెట్స్, (d) WD-SC & VKB-PRLI:TFR--35.785 KMs, (e) SC-WD:TFTR-6.50 KMs, f) SC-WD:TBTR---957 నెం.లు TRD అరేంజిమెంట్స్ ట్రాక్ రెనివల్ పనులకు సంబంధించి. 4) WD-SC: TTR-1 IN 12 సెట్స్ (14 సెట్స్), 1 ఇన్ 16 (1 సెట్): TRD అరేంజిమెంట్స్ ట్రాక్ రెనివల్ పనులకు సంబంధించి. 5. SC-WD: TFTR- 6.5KMs: TRD అరేంజిమెంట్స్ ట్రాక్ రెనివల్ పనులకు సంబంధించి. **అంచనా వ్యయం: రూ. 41,48,251.60, పూర్తి చేయు కాలం:** 180 రోజులు,

ముగింపు తేది: 03-02-2025న, 15.00 గం.

1) బిడ్ డాక్యుమెంటు మరియు ఇతర వివరాల కొరకు వెబ్‌సైట్ http:// ireps.gov.inకు లాగిన్ కాగలరు.
2) టెండరుదార్లు ఇ-టెండరింగ్ ద్వారా మాత్రమే పాల్గొనవలెను మరియు మ్యాన్యువల్ ఆఫర్లు పరిశీలించబడవు.
3) కాగోరు టెండర్‌దారులందరూ టెండర్ ఫారం ధర మరియు బయానాను ఆన్‌లైన్ చెల్లింపుల ద్వారా మాత్రమే చెల్లించాల్సిందిగా కోరబడుచున్నారు.
4) GSTIN ఐడెంటిఫికేషన్ నెం.లు పొందవల్సిందిగా మరియు తమ ఆఫర్లతోపాటు దాఖలు చేయవల్సిందిగా కాగోరు టెండరుదారులందరు కోరబడుచున్నారు.
5) టెండరు దాఖలుచేయు కాలవ్యవధి యొక్క ప్రారంభ తేదీ వరకు టెండరుదారు ఏదేని సవరణల (ఆన్‌లైన్‌పై మాత్రమే జారీచెయ్యబడును) కొరకు గమనించగలరు.

సీనియర్ డివిజినల్ ఎలక్ట్రికల్ ఇంజినీర్ / TRD/సికింద్రాబాద్

ఇ-టెండరు కోరుతూ ప్రకటన (http://ireps.gov.in ద్వారా) PUB/0026

దిగువ పనుల కొరకు భారత రాష్ట్రపతి తరపున సీనియర్ డివిజినల్ ఎలక్ట్రికల్ ఇంజినీర్, ట్రాక్షన్ డిస్ట్రిబ్యూషన్, సికింద్రాబాద్ వారు సింగిల్ ప్యాకెట్ టెండరింగ్ విధానంలో ఇ-టెండరు కోరుతున్నారు.

క్ర.సం.01 **NIT No: C/E.29/TRD/ SC/41/ 2024-25,** టెండరు నం. C/E.29/TRD/SC/41/2024-25, తేది: 06-01-2025. **పని పేరు:** SC **డివిజన్:** SC డివిజన్‌లో KZJ-WD సెక్షన్‌లో 1250Aతో ప్రస్తుతమున్న 800A సింగిల్ పోల్ ఐసొలేటర్స్ అప్‌గ్రేడేషన్. **అంచనా వ్యయం: రూ. 46,94,846.40, పూర్తి చేయు కాలం:** 180 రోజులు, **ముగింపు తేది:** 31-01-2025న, 15.00 గం.

1) బిడ్ డాక్యుమెంటు మరియు ఇతర వివరాల కొరకు వెబ్‌సైట్ http:// ireps.gov.inకు లాగిన్ కాగలరు.
2) టెండరుదార్లు ఇ-టెండరింగ్ ద్వారా మాత్రమే పాల్గొనవలెను మరియు మ్యాన్యువల్ ఆఫర్లు పరిశీలించబడవు.
3) కాగోరు టెండర్‌దారులందరూ టెండర్ ఫారం ధర మరియు బయానాను ఆన్‌లైన్ చెల్లింపుల ద్వారా మాత్రమే చెల్లించాల్సిందిగా కోరబడుచున్నారు.
4) GSTIN ఐడెంటిఫికేషన్ నెం.లు పొందవల్సిందిగా మరియు తమ ఆఫర్లతోపాటు దాఖలు చేయవల్సిందిగా కాగోరు టెండరుదారులందరు కోరబడుచున్నారు.
5) టెండరు దాఖలుచేయు కాలవ్యవధి యొక్క ప్రారంభ తేదీ వరకు టెండరుదారు ఏదేని సవరణల (ఆన్‌లైన్‌పై మాత్రమే జారీచెయ్యబడును) కొరకు గమనించగలరు.

సీనియర్ డివిజినల్ ఎలక్ట్రికల్ ఇంజినీర్ / TRD/సికింద్రాబాద్

డిజిటల్ అరెస్టులపై అవగాహన

హైదరాబాద్, (నమస్తే తెలంగాణ): డిజిటల్ అరెస్టులపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నట్టు టీజీసీఎస్‌బీ డైరెక్టర్ శిఖా గోయెల్ చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా బుధవారం అవగాహన ర్యాలీ నిర్వహించినట్టు తెలిపారు.

ఇ-టెండరు నోటీస్ నం. 03/Dy.CSTE/ C-I/SC/2025, తేది: 08-01-2025 PUB/0027

దిగువ పనుల కొరకు భారత రాష్ట్రపతి తరపున డిప్యూటీ చీఫ్ సిగ్నల్ & టెలికాం ఇంజినీర్ (కన్‌స్ట్రక్షన్-1), దక్షిణ మధ్య రైల్వే, సికింద్రాబాద్ వారు సమర్థ ప్రాధికారి అనుమతితో 17-01-2025న 15.00 గం.వరకు ఇ-టెండరు (ఓపెన్) కోరుతున్నారు.

క్ర.సం.01, **టెండరు నం:** C-SG-C-36-5-219-2024-25, **పని పేరు:** i) దక్షిణ మధ్య రైల్వేలోని నాందెడ్ డివిజన్‌లో ముద్కెడ్-మన్మాడ్ మెయిన్ లైన్ నుండి మన్మాడ్-దౌండ్ లైన్‌ను కనెక్ట్ చేసే ఆంకాయ్ వద్ద ప్రతిపాదిత బైపాస్ లైన్ వద్ద ఎలక్ట్రానిక్ ఇంటర్‌లాకింగ్ ఏర్పాటుతో సహా MACLS ఇండోర్ మరియు అవుట్‌డోర్ పనులు. ii) దక్షిణ మధ్య రైల్వేలోని నాందెడ్ డివిజన్‌లో ఖాండ్వ జంక్షన్-అకోల జంక్షన్ మధ్య కొత్త క్రాసింగ్ స్టేషన్ వద్ద ఎలక్ట్రానిక్ ఇంటర్‌లాకింగ్ ఏర్పాటుతో సహా MACLS ఇండోర్ మరియు అవుట్‌డోర్ పనులు. iii) దక్షిణ మధ్య రైల్వేలోని నాందెడ్ డివిజన్‌లో మనోహరాబాద్ -కొత్తపల్లి సెక్షన్ మధ్య కొత్త లైన్‌కు సంబంధించి సిరిసిల్లా-కొత్తపల్లి సెక్షన్ మధ్య HDPE డక్ట్ మరియు కేబుల్స్ ట్రెంచింగ్, వేయుట, బ్లోయింగ్, బ్యాక్ ఫిల్లింగ్, జాయింటింగ్ స్ప్లైసింగ్ మరియు 6 క్వాడ్ కేబుల్, OFC అండ్ ఇండోర్ టెలికాం ఎక్విప్‌మెంట్స్ ఇన్‌స్టాలేషన్ పనులు మరియు సిరిసిల్లా మరియు వేములవాడ స్టేషన్ వద్ద ఎలక్ట్రానిక్ ఇంటర్‌లాకింగ్ ఏర్పాటుతో సహా MACLS ఇండోర్ మరియు అవుట్‌డోర్ పనులు. iv) దక్షిణ మధ్య రైల్వేలోని నాందెడ్ డివిజన్‌లో పర్భాని జంక్షన్-పర్లి సెక్షన్ మధ్య డబ్లింగ్‌కు సంబంధించి పోఖర్ని నరసింహ (PKNS) గంఘూకేడ్ (GNH) & గంఘూకేడ్ (GNH)-వడ్గావ్ నిలా (WDN) మధ్య IBS ఏర్పాటు మరియు గంగాకేడ్ స్టేషన్ వద్ద ఎలక్ట్రానిక్ ఇంటర్‌లాకింగ్ ఏర్పాటుతో సహా MACLS ఇండోర్ మరియు అవుట్‌డోర్ పనులు. v) దక్షిణ మధ్య రైల్వేలోని నాందెడ్ డివిజన్‌లో ముద్కెడ్-ఆదిలాబాద్ మెయిన్ లైన్ నుండి మన్మాడ్-సికింద్రాబాద్ లైన్‌ను కనెక్ట్ చేసే ముద్కెడ్ జంక్షన్ వద్ద ప్రతిపాదిత బైపాస్ లైన్ వద్ద ఎలక్ట్రానిక్ ఇంటర్‌లాకింగ్ ఏర్పాటుతో సహా MACLS ఇండోర్ మరియు అవుట్‌డోర్ పనులు. **అంచనా విలువ:** రూ. 382010016.36, **బిడ్ సెక్యూరిటీ:** రూ. 2060100/-, **పూర్తిచేయు కాలం:** 18 నెలలు.

1) బిడ్ డాక్యుమెంటు మరియు ఇతర వివరాల కొరకు దయచేసి వెబ్‌సైట్ https://ireps.gov.inకు లాగిన్ కండి.
2) బిడ్ సెక్యూరిటీ యొక్క చెల్లింపు షెడ్యూల్డ్ కమర్షియల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నుండి బ్యాంక్ గ్యారంటీ బాండ్‌గా దాఖలు చేయవలెను లేదా ఇన్‌వెస్ట్‌మెంట్ గేట్‌వే ద్వారా లేదా నగదు ద్వారా మాత్రమే జరుపవలెను.
3) టెండరు దాఖలు చేయు కాలవ్యవధిలో అనగా టెండరు ముగింపుకు ముందస్తుగా పదిహేను రోజుల్లోగా టెండరుదారులు తమ ఆఫర్లను ఆన్‌లైన్‌లో దాఖలు చెయ్యాలి.
4) టెండరు దాఖలుచేయు కాలవ్యవధి యొక్క ప్రారంభ తేదీ వరకు టెండరుదారు ఏదేని సవరణ (ఆన్‌లైన్‌పై మాత్రమే జారీచెయ్యబడును) కొరకు గమనించగలరు.

డిప్యూటీ చీఫ్ సిగ్నల్ & టెలికాం ఇంజినీర్ (కన్‌స్ట్రక్షన్-I) సికింద్రాబాద్

A0032

తదుపరి టెండరు నిబంధనలు/వివరాల కోసం మరియు టెండరు డాక్యుమెంట్ల డౌన్‌లోడింగ్ కోసం వెబ్‌సైట్ www.ireps.gov.in లేదా http://www.scr.indianrailways.gov.in దర్శించండి.

డాక్టర్ కృష్ణా ఎల్లాకు ప్రతిష్టాత్మక పురస్కారం

- ఐఎన్ఎస్ఏ ఇండియా ఫెలోషిప్ ప్రదానం

డాక్టర్ కృష్ణా ఎల్లాకు ఐఎన్ఎస్ఏ ఇండియా ఫెలోషిప్ ప్రదానం చేస్తున్న ప్రతినిధులు

హైదరాబాద్, జనవరి 8(నమస్తే తెలంగాణ): ప్రముఖ శాస్త్రవేత్త, భారత్ బయోటెక్ ఇంటర్నేషనల్ కోఫౌండర్, ఎగ్జిక్యూటివ్ చైర్మన్ డాక్టర్ కృష్ణా ఎంఎల్లాను ఇండియన్ నేషనల్ సైన్స్ అకాడమీ(ఐఎన్ఎస్ఏ) ప్రతిష్టాత్మక ఇండియా ఫెలోషిప్‌తో సత్కరించింది. ఆవిష్కరణలు, కొత్త వ్యాక్సిన్ టెక్నాలజీల అభివృద్ధికి ఆయన చేసిన కృషికి ఈ గౌరవం దక్కింది. ఇటీవల చెన్నైలో జరిగిన ఐఎన్ఎస్ఏ 90వ వార్షికోత్సవం సందర్భంగా కృష్ణా ఎల్లాకు పురస్కారాన్ని ప్రదానం చేశారు. దీంతో కృష్ణా ఎల్లా, భారత్ అటామిక్ ఎనర్జీ కమిషన్ చైర్మన్ డాక్టర్ అనిల్ కాకోడ్కర్, డీఆర్‌డీవో మాజీ డైరెక్టర్ జనరల్ డాక్టర్ వీకే సారస్వత్, ఇస్రో చైర్మన్ డాక్టర్ సోమనాథ్, ఇన్ఫోసిస్ కో ఫౌండర్ ఎస్ క్రిస్ గోపాలకృష్ణన్ తదితర విశిష్ట శాస్త్రవేత్తల జాబితాలో చేరారు. ఈ సందర్భంగా డాక్టర్ కృష్ణా ఎల్లా మాట్లాడుతూ నూతన వ్యాక్సిన్లను కనుగొనడంలో భారత్‌ను ఆధిపత్య శక్తిగా మార్చేందుకు తన కృషి కొనసాగుతుందని పేర్కొన్నారు. తనకు ప్రేరణగా నిలిచిన భారత్ బయోటెక్ బృందంతో ఈ గౌరవాన్ని పంచుకుంటున్నట్టు తెలిపారు. కాగా, వ్యాక్సిన్ల ఆవిష్కరణ, తయారీ, పంపిణీలో దశాబ్దాల అనుభవం ఉన్న భారత్ బయోటెక్.. 125 దేశాలకు 9 బిలియన్లకన్నా అధిక మోతాదులో వ్యాక్సిన్లను పంపిణీ చేసింది. ప్రస్తుతం ఈ కంపెనీ 18 వ్యాక్సిన్లను తయారు చేస్తున్నది.

'గాంధీ'లో మహిళ మృతి

వైద్యుల నిర్లక్ష్యమే కారణమని కుటుంబ సభ్యుల ఆరోపణ



శోకసంద్రంలో జానమ్మ కుటుంబ సభ్యులు

బన్సీలాల్‌పేట్, జనవరి 8: సికింద్రాబాద్ గాంధీ దవాఖానలో చికిత్స కోసం వచ్చిన ఓ మహిళ బుధవారం మృతిచెందింది. మహిళ మృతికి వైద్యుల నిర్లక్ష్యమే కారణమని కుటుంబ సభ్యులు ఆరోపించారు. బాధిత కుటుంబ సభ్యుల వివరాల ప్రకారం.. వనపర్తి జిల్లా కాశీంపేట గ్రామానికి చెందిన జానమ్మ(65) కిడ్నీ ఇన్‌ఫెక్షన్, శ్వాస సమస్యతో బాధపడున్నారు. ఆమెను మంగళవారం అర్ధరాత్రి గాంధీ దవాఖానకు తీసుకువెళ్లారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న ఆమెను చూడాలని కాళ్లు పట్టుకున్నా కనికరించలేదు. చివరకు ఈసీజీ, ఎక్స్‌రేలు అంటూ తెల్లవారుజామున 3 గంటల వరకు కనీసం సైలెన్ కూడా పెట్టలేదు. ఆ తర్వాత ఆక్సిజన్ పెట్టినా ఫలితం దక్కలేదు. అప్పటికే జానమ్మ మృతిచెందిందని వారు ఆరోపించారు. బాధ్యులపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. కాగా, కిడ్నీల్లో ఇన్‌ఫెక్షన్ పెరగడంతోనే ఆమె మృతిచెందిందని డిప్యూటీ సూపరింటెండెంట్ సునీల్‌కుమార్ తెలిపారు.

స